నిర్బంధ నోటీసు అందజేత

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం సీపీఐ మండల కార్యదర్శి బాణాల రామయ్యకు పోలీసులు నిర్బంధ నోటీస్ అందించారు. త్రిపురాంతకం మండల కేంద్రంలో శుక్రవారం ఆయనకు నోటీస్ అందిచి ఈనెల 12 తాడేపల్లి ముఖ్యమంత్రి కార్యాలయం ముట్టడికి వెళ్లరాదని హుకుం జారీచేశారు. వెళ్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా సీపీఐ కార్యదర్శి బాణాల రామయ్య మాట్లాడుతూ తమకు తమ హక్కులను సాధించుకునేందుకు వెళ్ళే హక్కు లేదా అని ప్రశ్నించారు. ఇలాంటి ప్రజా వ్యతిరేక విధానాలు చేస్తే రానున్న ఎన్నికలలో ప్రజలే బుద్ధి చెపుతారని అన్నారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

బత్తాయి తోటను సందర్శించిన శాస్త్రవేత్తలు

విశాలాంధ్ర-దొనకొండ: మండలంలోని మల్లం పేట గ్రామంలో రైతులు సాగు చేసిన బత్తాయి తోటను దర్శి కృషి విజ్ఞాన కేంద్రానికి చెందిన ఉద్యాన శాస్త్రవేత్త డా.శివ, వాతావరణ శాస్త్రవేత్త కాశీవిశ్వనాథ్ గురువారం సందర్శిం చారు. సూక్ష్మ పోషక లోపాలు, ఎండు తెగులును గమనించిన వారు నివారణకు, పంట అధిక దిగుబడికి తగు సూచన, సలహాలందించారు. ఈ క్షేత్ర పరిశీలనలో భాగంగా శాస్త్రవేత్తలు, వీఏఏ, రైతులు పాల్గొన్నారు.

స్ఫూర్తి ప్రదాత బూచేపల్లి సుబ్బారెడ్డి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : దివంగత దర్శి మాజీ శాసనసభ్యులు బూచేపల్లి సుబ్బారెడ్డి నాలుగవ వర్ధంతిని పురస్కరించుకొని ఒంగోలు కొత్త కూరగాయల మార్కెట్ ఎదురుగా పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న చీమకుర్తి తహసిల్దార్ పిన్నిక మధు సూదనరావు మాట్లాడుతూ దానకర్ణుడిగా సేవాగుణ సంపన్నుడిగా బూచేపల్లి సుబ్బారెడ్డి అన్నదానానికి పెట్టింది పేరని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో తనదైన శైలిలో శాసనసభ్యునిగా పనిచేసి ప్రజలందరి మనసులో చిరకీర్తిని సంపాదించారని పేర్కొన్నారు. శివం ఫౌండేషన్ అధ్యక్షుడు గొల్లపూడి శ్రీహరి మాట్లాడుతూ దర్శి మాజీ శాసనసభ్యులు బూచేపల్లి సుబ్బారెడ్డి తో తనకు ఎంతో అనుబంధం ఉందని ఎన్నో సేవా కార్యక్రమాలకు ఆయన అండదండలందించి ప్రోత్స హించారని పేర్కొన్నారు. ఆయన ఆశయ స్ఫూర్తిని ముందుకు తీసుకు వెళ్ళవడమే ఆయనకు ఇచ్చే ఘన నివాళి అని పేర్కొన్నారు. ఒంగోలు నగరాభివృద్ధి కమిటీ అధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు,స్టేట్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ మహబూబ్, గాయకుడు నూకతోటి శరత్‌బాబు పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్‌ను చిత్తశుద్ధితో అమలు చేయాలి

విశాలాంధ్ర-ఒంగోలు :
ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం అమలులో పాలకులకు పారదర్శకత అవసరం అని, ఏఏ వర్గాలకు ఆర్థిక సోలంబన ప్రణాళికలు సిద్ధం చేసేలాగా చట్టాన్ని బలోపేతం చేసే బాధ్యత ప్రభుత్వానిదే అని దళిత గిరిజన బడ్జెట్ వాచ్ రాష్ట్ర కన్వీనర్ కన్వీనర్ అల్లడి దేవకుమార్ తెలియ జేశారు. గురువారం ఒంగోలు ప్రెస్ క్లబ్ లో జిల్లా దళిత గిరిజన బడ్జెట్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లా దారు. జిల్లా దళిత గిరిజన బడ్జెట్ వాచ్ కన్వీనర్ దార్ల కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశం ఏర్పాటులో డిప్యూటీ కలెక్టర్ పి పేరయ్య మాట్లాడుతూ మూడు దశాబ్దాల స్వతంత్ర భారతంలో ప్రభుత్వాలు చేపట్టిన పేదరిక నిర్మూల పథకాలు ఊరి చివర ఉన్న షెడ్యూల్ కులాలు ఊరి అవతల ఉన్న షెడ్యూల్ తెగలకు ఇతర కులాల మధ్య ఉన్న సామాజిక ఆర్థిక అసమానతులను, తొలగించుటలో ప్రభు త్వాలు ఆశించిన స్థాయిలో మార్పులు తీసుకురాలేక పోయాయని ఆయన అన్నారు. దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కరవది సుబ్బారావు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ పంచవర్ష ప్రణాళికలో అంతర్భా గమే ఈ నిధులను వేరే పనులకు మళ్లించ కూడదు, మిగిలించ కూడదు తప్పని సరిగా ఖర్చు చేయాలని ఆయన అన్నారు. కుల వివక్షత పోరాట సమితి జిల్లా కార్యదర్శి రఘురాం మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ 2013లో 10 సంవత్సరాలు కాల పరిమితితో అమలు చేయడం జరిగినది.

అల్లడి దేవకుమార్

2023తో ముగుస్తున్న ఈ చట్ట కాలపరిమితిని 10 పొడిగిస్తూ నేటి ప్రభుత్వం నిధులు లేని చట్టాన్ని పేద ప్రజలకి అందించినట్లు చూపటం బూటకం అని ఆయన అన్నారు. జై భీమ్ పాంథర్స్ జిల్లా అధ్యక్షుడు పాలడుగు రమేష్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్లలో నిధులు లేని తీరు నిరుపేద దళిత గిరిజనులను అగాధములోనికి నెట్టి వేసిన పరిస్థితి దాపురించిందని ఆయన అన్నారు. స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి బిల్లా శరత్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ పనితీరుతపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ సంఘటిత పరచాలని ఆయన అన్నారు.

రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు బాలసుందరం మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీల పట్ల దుర్మార్గతను సామాజిక దాడులు ఆర్థిక సమాంతలను పెంచి పోషిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు పాలెపోగు డగ్లస్, తాళ్లూరు కోటేశ్వ రరావు, శాంతరాజ్, డి పి ఆర్ ప్రసాద్, చప్పిడి కోటేశ్వరరావు, డాక్టర్ రమణ మూర్తి, పులిపాటి వీరయ్య, గోపన బోయిన వెంకట్రావు, గుత్తి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

వేసవి విజ్ఞాన శిబిరం

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథ పాలకుడు జీవి శివారెడ్డి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన వేసవి విజ్ఞానశిబిరంకు 21మంది విద్యార్థులు పాల్గొనుట జరిగింది. ఈ కార్యక్రమమునకు ఉపాధ్యాయులు గోపాలకృష్ణ మూర్తి మరియు శ్రీమతి వై.శిరీష పాల్గొన్నారు. వారు విద్యార్థుల చేత కథలు చెప్పించుట, కథలు చదివించుట మరియు చిత్రలేఖనం నందు మెలుకువలు నేర్పించుట జిగినది. మహాబారతంలో స్నేహితుల పాత్ర గురించి వివరించుట జరిగినది.

వైఎస్సార్ బీమా అందజేత

విశాలాంధ్ర-రాజుపాలెం: మండలంలోని అంచులవారి పాలెం గ్రామంలో అంచుల సాయి కొన్ని రోజుల క్రితం మరణించడం జరిగినది. అందుకు సంబంధించి ప్రభుత్వం తరఫున రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు సహాయ సహకారాలతో లక్ష రూపాయల వైఎస్సార్ బీమా మంజూరు చేశారు. ఈ డబ్బును సాయి భార్యకి సర్పంచ్ అంచుల రామాంజనేయులు అందజేశారు. వైస్ ఎంపీపీ హరి సూరమ్మ, నాగేశ్వరరావు, గ్రామ సచివాలయ కన్వీనర్ వేపూరి సోమశంకర్ రావు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల ఘనత జగన్‌దే

విశాలాంధ్ర-పిడుగురాళ్ల: చరిత్రలో ఏ రాష్ట్రంలో అమలు చేయనటువంటి గొప్ప సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి దక్కుతుందని ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి అన్నారు. పిడుగురాళ్లలోని ఎస్సీ కాలనీలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.

నవ్యను అభినందించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మౌలాలి

విశాలాంధ్ర-తర్లుపాడు : ఇటీవల ఏపీ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గురుకుల పాఠశాల ఎంట్రన్స్ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన కొమ్ము నవ్యను పాఠశాల ప్రధానో పాధ్యాయుడు షేక్ మౌలాలి అభినందించారు. మండలంలోని కలుజువ్వలపాడు పంచాయతీ, లింగారెడ్డి కాలనీలో ఉన్న ఎస్సీ ప్రాథమిక పాఠశాలలో కొమ్ము నవ్య అనే బాలిక విద్యాభ్యాసం కొనసాగుతున్నది. ఈ క్రమంలో ఆ పాఠశాలలో ఏకోపాధ్యా యుడుగా పనిచేస్తున్న షేక్ మౌలాలి నేర్పిన చక్కటి విద్యా బుద్ధులతో ఆ బాలిక ఇటీవల గురుకుల పాఠశాలలో చేరెందుకు ప్రభుత్వం నిర్వహించిన ఎంట్రన్స్ పరీక్షలలో నవ్య అత్యధిక మార్కులు అనగా 50కి 45 మార్కులు సాధించినట్లు తెలిసింది. దీంతో పాఠశాల ప్రధానో పాధ్యాయుడు షేక్ మౌలాలి బాలిక కొమ్ము నవ్య ను అభినం దించి ఇంకా భవిష్యత్తులో అత్యుత్తమ స్థాయికి ఎదగాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నవ్య తల్లిదండ్రులతో పాటు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో 'ఉగ్ర'

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని వాలిచర్ల గ్రామంలో శుక్రవారం సైకం వెంకటేశ్వరరెడ్డి వారి వివాహ వేడుకల్లో ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే మరియు టీడీపీ ఇంచార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని పెళ్లి కుమార్తెను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గాయం తిరుపతిరెడ్డి, గాయం రామిరెడ్డి, కందుల వెంకట సుబ్బారెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య, గాయం కృష్ణారెడ్డి, సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, గంగిరెడ్డి రమేష్ రెడ్డి, కోడలి రోశయ్య, తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

బూచేపల్లి వర్ధంతికి తరలిన వైసీపీ నేతలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : దర్శి మాజీ ఎమ్మెల్యే దివంగత బూచేపల్లి సుబ్బారెడ్డి నాలుగో వర్ధంతి కార్యక్రమం చీమకుర్తిలోని స్మృతి వనంలో గురువారం జరిగింది. స్మృతి వనంలోని మాజీ ఎమ్మెల్యే దివంగత బూచేపల్లి సుబ్బారెడ్డి, చిత్రపటానికి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డిలు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని తమ్మలూరు, నాయుడుపాలెం, పూరిమెట్ల, పసుపుగల్లు, ఉలగల్లు, పోలవరం, పులిపాడు, గ్రామాల నుండి బూచేపల్లి అభి మానులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. ఆయన స్మృతి వనం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆయన ఆత్మకు శాంతిచేకూరాలని ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ సూది దేవర అంజయ్య, వైస్ ఎంపీపీ బంక రమణమ్మ నాగిరెడ్డి, మాజీ సర్పంచి చింతా శ్రీనివాస్ రెడ్డి, ఉల్లగల్లు మాజీ సర్పంచ్ గొంది వెంకట అప్పారెడ్డి, ఆంజనేయ డైరీ ఎండి ఎనుముల శ్రీనివాసరెడ్డి, గంగిరెడ్డి సుబ్బారెడ్డి, లక్కు లక్ష్మిరెడ్డి పాల్గొన్నారు.

పడకేసిన పారిశుధ్యం

విశాలాంధ్ర-చేబ్రోలు: పంచాయతీ పరిధిలో పారిశుధ్యం అధ్వానంగా ఉంది. చేబ్రోలు పంచాయతీ పరిధిలో గొల్లపాలెం, పశువుల వైద్యశాల, చేబ్రోలులో రోడ్డ పక్కనే చెత్త చెదారం పడవేస్తున్నారు. దీంతో ఆ ప్రాం తంలో పందులు, కుక్కలు, ఆ వ్యర్ధల రోడ్డు పై చిందరబందరుగా చేస్తున్నాయి. ఆ జంతువులు కరుచుకుంటు స్థానిక ప్రజలను కూడా కరుస్తున్నాయని ఆప్రాంత ప్రజలు తెలుపుతున్నారు. ఇప్పటికైన పంచాయతీ అధికారులు స్పందించి రోడ్ల పక్కన వ్యర్ధలను ఎప్పటికప్పుడు తొలగించాలని కోరుతున్నారు.

రూ.17 వేలు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-తాడేపల్లి: ఎంటీఎంసీ పరిధి ఉండవల్లికి చెందిన పట్నాల భావన, తెనాలి గుప్తా కాలేజీలో ఎమ్మెస్సీ కెమిస్ట్రీ మూడవ సంవత్సరం చదువుతోంది. కాలేజీ ఫీజు కట్టు కోలేని పరిస్థితుల్లో ఉన్నామని పట్నాల భావన వారి తండ్రి పట్నాల శంకర్, రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి అధ్యక్షులు మున్నంగి వివేకానంద రెడ్డిని సంప్రదిం చగా గురువారం రోటరీ క్లబ్ తాడేపల్లి ఆధ్వర్యంలో ఉండవల్లి వంశీ టాలెంట్ హైస్కూల్లో భావన తండ్రికి కాలేజీ ఫీజు నిమిత్తం రూ.17 వేల చెక్కును అందజేశారు. రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి వైస్ ప్రెసిడెంట్ కిరణ్ పరుచూరి, ట్రెజరర్ రామకృష్ణ శెట్టి, కొల్లి వెంకట చంద్రశేఖర్ రెడ్డి, జొన్నా రాజేష్ పాల్గొన్నారు.

ఉచితంగా మందుల పంపిణీ

విశాలాంధ్ర-రాజుపాలెం: గుంటూరు ప్రముఖ హోమి యో వైద్యుడు రాఘవ రావు ఆధ్వర్యంలో రాజుపాలెం మండలం కొండమూడు పరిధిలోని వీరమ్మ కాలనీలో డెవలప్‌మెంట్ సొసైటీ నిర్వ హిస్తున్న బాలుర వసతి గృహంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే బుర్ర

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని విభైలు, బాలుపల్లి గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకల్లో కనిగిరి ఎమ్మెల్యే టీటీడీ పాలకమండలి సభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. గురువారం మండల ంలో వారు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన వెంట ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, వైస్ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, నారాయణ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, బోయమడుగుల సర్పంచి బొట్ల చిరంజీవి, మండల వైసీపీ యూత్ అధ్యక్షులు ఎం అటేలయ్య, వైసీపీ నాయకులు గోగుల బాలయ్య, సింగిల్‌విండో చైర్మన్ పెరుగు సుబ్బరామయ్య, మండల కో ఆప్షన్ పఠాన్ మాబు, మండల వైసీపీ అధ్యక్షులు భువనగిరి వెంకటయ్య, నరసింహులు, శ్రీనివాసులు ఉన్నారు.

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే అన్నా



విశాలాంధ్ర-గిద్దలూరు : మండలంలోని కంచిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని కె.బయ నపల్లె గ్రామంలో శసగాని చిన్న గురువయ్య కుమారుడు వివాహా వేడుకల్లో గురువారం శాసనసభ్యులు అన్నా రాంబాబు పాల్గొన్నారు. అనంతరం నూతన వధూవరులు రాజశేఖర్, శ్రావణిలను ఎమ్మెల్యే అన్నా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కంచిపల్లె సర్పంచ్ సోమాదుల రాజమ్మ, వైసీపీ నాయకులు సోమాదుల కాశయ్య వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేదల మనసులో నిలిచిన బూచేపల్లి సుబ్బారెడ్డి

విశాలాంధ్ర-చీమకుర్తి : మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి సుబ్బారెడ్డి వర్ధంతి సందర్భంగా బూచేపల్లి కళ్యాణ మండపం వద్దనున్న విగ్రహానికి సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు, జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నిరంతరం పేద ప్రజల కోసం అహర్నిశలు పాటుబడిన మహోన్నతమైన వ్యక్తి బూచేపల్లి సుబ్బారెడ్డి అని టిజేఆర్ సుధాకర్ బాబు పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమంతో పాటు ప్రతి ఒక్కరు ఆకలితో ఇబ్బంది పడకూడదని నిరంతరం వారికోసం అన్నదానలను నిర్వహించేవారని, దర్శి నియోజకవర్గం తో పాటు చీమకుర్తి మండలం లో కూడా అనేక అభివృద్ధి శాశ్వత కార్యాక్రమాలను చేశారని అన్నారు. బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి స్ఫూర్తితో పేద ప్రజలకు ఇంజనీరింగ్ విద్య చదువుకునే అవకాశం కల్పించాలని చీమకుర్తి పట్టణంలో ట్రస్ట్ ద్వారా ఇంజనీరింగ్ కాలేజిని ఏర్పాటు చేసి జిల్లాలోని పేద ప్రజలకు ఇంజనీరింగ్ చదువుకునే అవకాశాన్ని కల్పించామని అన్నారు. వర్ధంతి సందర్భంగా భారీ ఎత్తున అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చాలా అంకులు, కౌన్సిలర్లు స్థానిక జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు పార్టీ కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు క్రిష్టిపాటి శేఖర్‌రెడ్డి, చల్లా అంకులు, వైఎస్ఆర్ పార్టీ అభిమానులు కార్యకర్తలు స్థానిక ప్రజలు భారీగా పాల్గొన్నారు.

లోకోస్ యాప్‌తో బ్యాంకు లావాదేవీల సందేశాలు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన లోకోస్ యాప్‌లో స్వయం సహాయక సంఘాల మహిళల బ్యాంకు లావాదేవీల సందేశాలు ఎప్పటికప్పుడు ప్రతి ఒక్కరికి అందుతాయని వైయస్సార్ క్రాంతి పదం ఏసి ఎం విజయమ్మ సూచించారు. గురువారం స్థానిక వైయస్సార్ క్రాంతి పదం కార్యాలయంలో లోకోస్ యాప్ పై వివోఏలు, ఎల్సీలకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి ఏసీ విజయమ్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ లోకోస్ యాప్ ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలకు సంబంధించిన ప్రతి బ్యాంకు లావాదేవీలు అప్పటికప్పుడు గ్రూపు మహిళలకు వాయిస్ మెసేజ్ ద్వారా సమాచారం అందించడం జరుగుతుందన్నారు. స్వయం సహాయక సంఘాల్లోని ప్రతి మహిళ ఫోన్లో లోకోస్ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు లోన్ బీమాతో పాటు వారి గ్రూపుకు సంబంధించినతదితర అన్ని వివరాలు వారి సెల్ఫోన్లలో ఎప్పటికప్పుడు సమాచారం చేరవేయడం జరుగుతుందన్నారు గ్రూపు మహిళలకు లోకోస్ యాప్ పై వివో ఏలు ఎల్సీలు అవగాహన కల్పించాలన్నారు కార్యక్రమంలో ఏబీఎన్ రవికుమార్ ఐబీఏపీఎం శ్రీనివాస్ ఎంజీ వెంకటసుబ్బయ్య సీసీలు వివోఏలు ఎల్సీలు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో దగా

విశాలాంధ్ర-ఒంగోలు : వైసీపీ పాలనలో ఒంగోలు నియోజక వర్గం ప్రజలకు అడుగడుగున దగా పద్దారని బిజెపి ఒంగోలు నియోజక వర్గం ఇన్‌చార్జ్ యోగయ్య యాదవ్ అన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వము పైన బిజెపి ఒంగోలు అసెంబ్లీ పరిధిలోపలు చోట్ల. ప్రజల నుండి అర్జీలు స్వీకరించటం జరిగింది. వీటి ఆధారముగా ఈ ప్రభుత్వము పైన బిజెపి ప్రజా చార్జిషీట్ దాఖలు చేస్తుంది. బిజెపి 3వ మండల అధ్యక్షులు గుర్రం రంగనాథ్ స్థానిక ఒంగోలులోని పొట్టి శ్రీరాములు విగ్రహము దగ్గర ఏర్పాటు చేసిన కార్య క్రమములో బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్ మాట్లడుతూ ఒంగోలు నగరంలో అధిక సంఖ్యలో వృద్ధాప్య పింఛన్లు తీశారని. ఇళ్లు లేని పేదలు చేత డబ్బులు కట్టించుకొని ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్న గానీ వారి కోరిక నెరవేర్చక పోవటము ఈ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని. చెత్త పన్నులు వసూలు చేస్తున్నారు గానీ పారిశుధ్యం అధ్వన్నముగా ఉన్నదని విమర్శిస్తూ ఒంగోలులో భుకాబ్జాలు యథేచ్ఛగా జరుగుచున్న గానీ ప్రభుత్వ పెద్దలు చూస్తూ ఉన్నారని విమర్శించారు. ఎస్సీ మోర్చజోనల్ ఇంఛార్జి పేముల మోజీ. పి.ఉమాదేవి. జిల్లా కార్యదర్శి సత్య వతి, రాంబాబు. కాటా రాధాకృష్ణ, శిరీష్, మిరియం శ్రీని వాసరావు, సత్యనారాయణ, మధు యాదవ్, తిరుమల పాల్గొన్నారు.

రైతులను తక్షణమే ఆదుకోవాలి

విశాలాంధ్ర-బాపట్ల:
రైతుల ఆరుగాల కష్టం అకాల వర్షం వర్షం దాటికి నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకో వాలని టిడిపి ఇంచార్జి వేగేశన నరేంద్ర వర్మ ప్రభుత్వాన్ని కోరారు. టిడిపి నేతలతో కలిసి గురువారం కలెక్టరేట్ వద్ద పార్టీ నాయకులతో కలిసి రైతులను ఆదుకోవాలని నినాదాలు చేశారు. అనంతరం జెసి శ్రీధర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వేగేశన నరేంద్ర వర్మ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో అకాల వర్షాలతో చేతికొచ్చిన పంట నష్టపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలతో 4 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నా యన్నారు. ఒకపక్క రైతులు ఇబ్బందులు పడుతుంటే వైసిపి ప్రభుత్వం నాన్చుడు ధోరణి అవలంబిస్తూ పంట నష్టం అంచనా వేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. రైతులు పొలాల్లో ఉన్న పంటను కాపాడుకోవడానికి కనీసం టార్పాలిన్ పట్టాలు కూడా ఇవ్వకుండా మరింత కృంగదీస్తుందన్నారన్నారు. వరితో పాటు మిరప, మొక్కజొన్న,పసుపు, శనగ, వేరుశనగ, మామిడి, అరటి, ఇతర ఉద్యాన పంటలు బొప్పాయి, నిమ్మ, దానిమ్మ, బత్తాయి దెబ్బతిని రైతులు కోలుకోలేని విధంగా దెబ్బతిన్నారన్నారు. పొలాల్లో నీరు నిలవడంతో ధాన్యాన్ని పొలం నుంచి రోడ్డుపైకి చేర్చేందుకు రైతులు అధికమొత్తం ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అధికారులు పంట నష్టం అంచనా వేసి త్వరితగతిన పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని వేగేశన డిమాండ్ చేశారు.

అకాల వర్షాలకు దెబ్బతిన్న, రంగుమారిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని రబీ ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలన్నారు. నాణ్యత కోల్పోయిన పంటలను కొనుగోలు చేసి నష్టపోయిన వరి, మొక్కజొన్న రైతుకు ఎకరాకు రూ.30 వేల చొప్పున మిర్చి, అరటి, మామిడి రైతులకు ఎకరాకు రూ.50 వేల పరిహారం అందించాలి. అదేవిధంగా పిడుగుపాటు గుర్తై మరణించిన కుటుంబాలకు ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం అందించాలన్నారు. బాధలో ఉన్న రైతులను ఎర్రి పప్ప అని గౌరవం లేకుండా దుర్భాషలాడిన మంత్రి కారుమూరి నాగేశ్వరరావు తక్షణమే వారికి బహిరంగ క్షమాపణ చెప్పాలని నరేంద్ర వర్మ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సలగల రాజశేఖర్ బాబు పమిడి భాస్కర్, పల్లం సరోజిని తదితరులు ఉన్నారు.

'నీలం' ఫిర్యాదుకు స్పందించిన డీఎస్పీ

బాధితుల నుంచి వివరాల సేకరణ

విశాలాంధ్ర-ఒంగోలు : గొడ్డటి రవి కిరణ్ అనే దళిత యువకుడ్ని చెప్పుతో కొట్టి, అవమానించిన అగ్రకుల దుండగుల్ని అరెస్టు చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ఒంగోలు డిఎస్పి నారాయణస్వామి రెడ్డికి ఫిర్యాదు చేశారు. నాగేంద్ర ఒంగోలు పోలీస్ సబ్ డివిజన్‌కు నూతన డిఎస్పీగా నియమితులైన నారాయణస్వామి రెడ్డిని బుధవారం కలిశారు. మద్దిపాడు మండలం మల్లవరం గ్రామం సమీపంలోని గుండ్ల కమ్మ డ్యాంపై దళిత యువకుడు రవికిరణ్ ను చెప్పుతో కొట్టిన ఘటన గురించి మాట్లాడారు. ఆధునిక సమాజంలో, దళితుడిపై భౌతికంగా దాడి చేయడమే కాకుండా, బహిరంగంగా చెప్పుతో కొట్టి అవమానించిన ఎస్సీ ఎస్టీ కేసులో అగ్రకుల దుండగులు స్వేచ్ఛగా తిరుగుతున్నారని నాగేంద్ర డీఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో స్పందించిన డిఎస్పి నారాయణస్వామి రెడ్డి హుటాహుటిన మల్లవరం గ్రామ సమీపంలోని గుండ్లకమ్మ డ్యాం వద్ద నేరం జరిగిన స్థలాన్ని పరిశీలించి బాధితులను సాక్షులను విచారించారు. బాధితులు సాక్షులు స్టేట్మెంట్ ప్రకారం, మద్దిపాడు మండలం మల్లవరం గ్రామంలో గుండ్లకమ్మ ఒడ్డున ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థాన బ్రహ్మోత్సవాలు ఈనెల 6న మొదలయ్యాయి. మల్లవరం గ్రామానికి చెందిన అగ్ర కుల యువకులు కొందరు డ్యాముపైన ఉన్న దారిలో రాకపోకలకు అడ్డంగా తమ మోటార్ సైకిల్లను రాంగ్ పార్కింగ్ చేసి, డ్యాము గోడలపై కూర్చున్నారు. ఆ సమయంలో మల్లవరం గ్రామానికి చెందిన రావూరి వెంకటేశ్వర్లు గుడి నుంచి గ్రామానికి తన కారులో వెళు తున్నాడు. రోడ్డుకు అడ్డంగా ఉన్న బైకుల్ని తొలగించాలని వెంకటేశ్వర్లు హారన్ కొడుతున్నాడు. ఇదంతా గమనిస్తున్న స్థానికులైన రవికిరణ్ అతని బంధువులు దారికి అడ్డంగా ఉన్న మోటారు సైకిళ్లను పక్కకు జరపాలని, వాటి యజమానులకు సూచించారు. అంతట మద్యం మత్తులో ఉన్న మల్లవరం గ్రామానికి చెందిన అగ్ర కులస్తులు పొదిలి విష్ణు, పొన్నం గోపి, ఒంగోలుకు చెందిన వీరి మిత్రుడు వాడు మీరు ఏమైనా విఐపిలంట్రా, మేము బళ్ళు అడ్డం తీయడానికి మీరు మాకు చెప్పేంతటివారా మాల నా కొడకల్లారా అంటూ కులం పేరుతో దూషించారు. పొదిలి విష్ణు చెప్పు తీసుకొని రవికిరణ్ మొఖం మీద ఏడు ఎనిమిది సార్లు కొట్టాడు. పక్కనున్న రవికిరణ్ బంధువులు వారిస్తున్నప్పటికీ మరలా చెప్పుతో కొట్టగా రావూరు వెంకటేశ్వర్లు కారు మీద పడింది. రవికిరణ్ చెప్పుతో కొట్టడాన్ని ప్రశ్నించిన రవికిరణ్ బంధుమిత్రులని కూడా తాగిన మైకంలో మాది ఒంగోలు గద్దలగుంట అని, మీ అందరి సంగతి లేపేస్తాం అంటూ అగ్రకుల దుండగులు చెప్పు చూపిస్తూ అందర్నీ బెదిరించారు. ఈ ఘటన మద్దిపాడు పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 113/2023 రిజిస్టర్ అయ్యింది. జిల్లా ఎస్పీ మల్లికా గార్గ్ ఒంగోలు డిఎస్పికి కేసు విచారణ బాధ్యతల్ని అప్పగించారు. నాగేంద్ర ఫిర్యాదుతో వాస్తవాలు తెలుసుకున్న డి.ఎస్.పి నారాయణస్వామి రెడ్డి హుటాహుటిన నేర స్థలానికి కేసు విచారణ జరిపారు.

6 నుంచి 15వ తేదీల్లోగా దరఖాస్తు చేసుకోవాలి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : ప్రైవేట్ పాఠశాలలో 1తరగతి విద్యార్థిని విద్యార్థులు జూన్ 6 తేదీ నుండి 15వ తేదీ వరకు విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి సామెల్ జాన్ తెలిపారు. అనాధ పిల్లలు, ఎస్టి ఎస్సి బిసి, మైనార్టీ పిల్లలు, అదేవిధంగా సంవత్సర ఆదాయం ఉన్న లక్ష నుండి రెండు లక్షల రూపాయలు ఉన్న అర్హులని తెలియజేశారు. ఒకటవ తరగతిలో చేరే విద్యార్థులకు 1/ 6/2023 నాటికి ఐదు సంవత్సరాలు నిండి ఉండాలని ప్రైవేట్ పాఠశాలలో 25 శాతం రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని తెలియజేశారు.

వివాహ వేడుకల్లో వైసీపీ నేతలు

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని లక్ష్మీ నరసాపురంలో ఇల్లూరి శ్రీనివాసులరెడ్డి కుమార్తె సుప్రియ వివాహ వేడుకల్లోను, చింతలపాలెంలో వాలంటీర్ మానస వివాహ వేడుకలలో వైసిపి మండల శ్రేణులు పాల్గొని ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. వైసిపి మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, జడ్పిటిసి చప్పిడి సుబ్బయ్య, ఓమిగా, వివేక విద్యాసంస్థల కరస్పాండెంట్ కల్లూరి రామిరెడ్డి, మండల సచివాలయం కన్వీనర్ షేక్ ఖాదర్ భాష, గట్ల భాస్కర్‌రెడ్డి, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, వివాహ వేడుకల్లో పాల్గొని వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.

వధూవరులకు పువ్వాడి, బొల్ల ఆశీర్వాదం

మండలంలోని లక్ష్మీ నరసాపురంలో గురువారం జరిగిన ఇల్లూరి శ్రీనివాసులురెడ్డి కుమార్తె సుప్రియ వివాహ వేడుకల్లో మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు తెలుగు యువత నాయకులు ఎంపీటీసీ నరసింహారావులు పాల్గొని ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మోరబోయిన గంగరాజు యాదవ్, పువ్వాడ రామారావు, గోళ్ల వెంకటేశ్వర్లు, గుంటుపల్లి శ్రీను, దేవరపు మాల్యాద్రి, శేషం మోషే తదితరులు వివాహ వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.

లక్కవరంలో పర్యటించిన మద్దిశెట్టి

విశాలాంధ్ర-తాళ్లూరు : దర్శి శాసనసభ్యులు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ సోదరులు తాళ్లూరు మండల వైసీపీ ఇన్చార్జ్ మద్దిశెట్టి రవీంద్ర గురువారం మండలంలోని లక్కవరం గ్రామంలో పర్యటించారు. లక్కవరం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు నరసింహారెడ్డి కుమార్తె వివాహ మహోత్సవంలో ఆయన పాల్గొని నూతన వధువును ఆశీర్వదించారు. అనంతరం గ్రామంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలను పేరుపేరునా పిలిచి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైసిపి నాయకులు మాజీ సర్పంచ్ తూము సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే సుబ్బారెడ్డి వర్ధంతిలో తాళ్లూరు నేతలు

విశాలాంధ్ర-తాళ్లూరు : దర్శి మాజీ శాసనసభ్యులు బూచేపల్లి సుబ్బారెడ్డి నాలుగవ వర్ధంతి వేడుకల్లో తాళ్లూరు మండల వైసీపీ నేతలు పాల్గొని ఘన నివాళులర్పించారు. తాళ్లూరు మాజీ ఎంపీపీ రాష్ట్ర వైసీపీ సంయుక్త కార్యదర్శి పి.మధుసూదనరెడ్డి, మాజీ ఎంపీపీ గొల్లపాటి మోషే తదితరులు చీమకుర్తిలోని కమలాకర్‌రెడ్డి పార్కులో సుబ్బారెడ్డి స్మారక సమాధి వద్ద పువ్వులు చల్లి సుబ్బారెడ్డికి ఘన నివాళు లర్పించారు. రాష్ట్ర షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్ఎం భాష, సొసైటీ మాజీ డైరెక్టర్ గువ్వల శ్రీనివాస్‌రెడ్డి, గంగవరం వైసీపీ నాయకులు గుజ్జుల యోగిరెడ్డి, సీనియర్ వైసీపీ నాయకులు సద్ది పుల్లారెడ్డి, దర్శి మాజీ ఎంపీపీ దేవదానం, జిల్లా వైసిపి యూత్ ప్రధాన కార్యదర్శి జక్కుల రామకృష్ణ, తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

పెండింగ్ పనులు త్వరగా పూర్తిచేయాలి

విశాలాంధ్ర-చేబ్రోలు: పెండింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేయా లని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య పేర్కొన్నారు. మండల పరిషత్ సమావేశ మంది రంలో గురువారం ఎంపీపీ కొక్కిలి గడ్డ సాహితి అధ్యక్ష తన జరిగిన సర్వ సభ్య సమావేశంలో ఆయన మాట్లా డుతూ మండలంలోని అన్ని గ్రామా ల్లో ప్రభుత్వం చేపట్టిన పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి గ్రామంలో ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. ఎంపీపీ, ఎంపీడిఓ, వైసీపీ నేతలు పాల్గొన్నారు.

'ఉపాధి' హామీ అవకతవకలపై విచారణ

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని బృందావనం తండా పంచాయితీలో ఉపాధి హామీ అవకతవకలపై ఎన్ఆర్ఇజిఎస్ అధికారులు గురువారం తాండాకు వెళ్లి విచారణ చేపట్టారు. ఉపాధి పనుల్లో జరుగుతున్న అవక తవకలపై బుధవారం ఆ గ్రామ సర్పంచి జానవతు లక్ష్మీబాయి, ఉప సర్పంచ్ భూక్య తులసి నాయక్ ఆధ్వర్యంలో ఉపాధి కూలీలు ధర్నాకు దిగారు. విషయం తెలుసుకున్న ఉపాధి హామీ దర్శి నియోజకవర్గ అధికారిని ఏపీడి పద్మశ్రీ, ఎంపీడీవో కే కుసుమకుమారి, ఏపీవో కే కొండయ్య, ఆ గ్రామంలో ఉపాధి కూలీలను విచారించారు. ఏపిడి పద్మశ్రీ మాట్లాడుతూ కూలీలరోజువారి మస్టర్లను గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో లేకుండా బయట ఉన్న వారి గురించి విచారించి

వారిపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. తండాలో ఫీల్డ్ అసిస్టెంట్‌ను ఎవర్ని నియమించలేదని, ప్రస్తుతం మీకు నాగార్జునరెడ్డిని కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. ప్రతి 60 మంది కూలీలకు ఒక మేట్‌ను మీరే ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు. అశోక్, సుధాకర్, సాలెం, ఫీల్డ్ అసిస్టెంట్ నాగార్జున రెడ్డి. జానా వత్తు చిన్న నాయక్ పాల్గొన్నారు.

ఇళ్లు కూల్చిన దుండగులపై చర్యలు తీసుకోవాలి

- బీసీ సంఘాల నాయకుల డిమాండ్

విశాలాంధ్ర-ఒంగోలు : దౌర్జన్యంగా జెసిపితో ఇల్లుకూల్చిన దుండుగులపై వెంటనే చర్యలు తీసుకోవాలని విశ్వబ్రాహ్మణ సంఘం కార్యదర్శి సుతారం శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. నగరంలోని కొత్తపట్నం రోడ్డులో గల నల్లూరి నర్సింగ్ హోమ్ ఎదురుగా ఉన్న విశ్వబ్రాహ్మణ కులానికి చెందిన నాగార్జున ఆచారి నివాసాన్ని కొందరు వ్యక్తులు దౌర్జన్యంగా జెసిపితో నేలమట్టం చేశారని నిందితులపై వెంటనే చర్యలు తీసుకోవాలని విశ్వబ్రాహ్మణ సంఘం కార్యదర్శి సుతారం శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. నగరంలోని కొత్తపట్నం బస్టాండ్ ప్రాంతంలో గల బాధితుని ఇంటి వద్ద బీసీ సంఘం ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 40 సంవత్సరాల నుండి పూర్వీకుల నుంచి వచ్చిన ఆస్తిని వారు ఎవ్వరికి అమ్మక పోయినా నకిలీ ధ్రువ పత్రాలు చూపించి తాము ఇంటిని కాళీ చేయాలని బెదిరించి రెండుసార్లు వారిపై దాడి చేశారని దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. బాధితుల వెంట ఒంగోలు శాసనసభ్యులు శ్రీనివాస్ రెడ్డి అండగా ఉంటానని హామీ ఇచ్చి జిల్లా పోలీసు అధికారులతో మాట్లాడారని అన్నారు. నాగార్జున ఆచారి మాట్లాడుతూ తమ ఇంటిని ధ్వంసం చేసే సమయంలో పోలీసులకు సమాచారం ఇచ్చిన స్పందించలేదని, బ్లూ కోట్స్ టీంకు 100 ద్వారా సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి నివారించే ప్రయత్నం చేయగా నిందితులు పారిపోయారని బాధితులు వాపోయారు. బాధితులకు మద్దతు తెలిపిన వారిలో వడ్డెర సంఘం నాయకులు తన్నీరు ఆంజనేయులు తన్నీరు నాగేశ్వరరావు, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకురాలు రజిని ఉన్నారు.

ఎంపీ, ఎమ్మెల్యేల కృషితోనే వరకపూడి సెల సాధ్యం

విశాలాంధ్ర-వెల్దుర్తి: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ చింతా శివరామయ్య అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో మండలంలో ఉన్న తాగు నీరు, విద్యా, వైద్యం, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాలపై సమీక్ష నిర్వహించారు. వేసవిలో తాగునీటి అంతటి తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. రానున్న విద్యా సంవత్సరంలో డ్రాప్స్ అవుట్స్ లేకుండా చర్యలు తీసుకోవాలని మాట్లాడారు. అలాగే ఇటీవల ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్నటువంటి వరికపూడి సెల ఎత్తిపోతల పథకానికి అన్ని అటవీ అనుమతులతో సహ మంజూరు చేయించిన పల్నాడు ఎంపీ శ్రీకృష్ణదేవరాయలుకి, మాచర్ల శాసనసభ్యులు ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి మండల ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తూ తీర్మానం చేశారు. అలాగే ప్రజల చిరకాల కోరికను తీర్చడానికి కృషి చేసిన వీరికి నాలుగు మండలాల ప్రజలు రుణపడి ఉంటారని జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు కుర్రి సాయిమర్కొండ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ తాడి వెంకటేశ్వర్ రెడ్డిలు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసాదరావు, వైస్ ఎంపీపీలు సంజీవరెడ్డి, గోపాలు, జడ్పిటిసి బాలు నాయక్, పరుగులు సర్పంచులు, ఎంపీపీలు పాల్గొన్నారు.

అబ్దుల్ మతిన్‌ను ప్రభుత్వాలు ప్రోత్సహించాలి

విశాలాంధ్ర-గుంటూరు:

ఏషియన్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుని దేశానికే గర్వకారణంగా నిలిచిన షేక్ అబ్దుల్ మతిన్‌కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింత ప్రోత్సాహం అందించాలని ముస్లిం ఐక్యవేదిక గౌరవాధ్యక్షులు షేక్ జియా ఉర్ రహమాన్ కోరారు. కేరళలోని అలపూజలో ఈ నెల 1 నుంచి 6వ తేది వరకు జరిగిన ఏషియన్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుని గుంటూరుకు వచ్చిన అబ్దుల్ మతిన్‌ను, కోచ్ మహమ్మద్ ఖమురుద్దీన్‌ను స్థానిక ఆనందపేటలోని జియా ఉర్ రహమాన్ కార్యాలయంలో గురువారం ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్యవేదిక జనరల్ సెక్రటరీ హాజీ అబ్దుల్ కలాం, ఉపాధ్యక్షులు షేక్ బాజీ, యువజన నాయకులు పటాన్ అలీమ్ భాష, జాఫర్, అన్సారీ, జానీ, కోచ్ ఖమృద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుల ఆశ్రమంలో ఉచిత ప్రవేశాలు

విశాలాంధ్ర-గుంటూరు క్రైమ్: స్థానిక శ్రీనగర్ ఏడవ లైనులో గల మాతృశ్రీ వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు ఉచిత ఆశ్రయం కల్పిస్తున్నట్లు నిర్వాహకులు నడింపల్లి జానకి శైలజ ఒక ప్రకటనలో తెలిపారు. అనాధ వృద్ధులు, పనుల ఒత్తిడిలో కుటుంబాలలోని వయోవృద్ధుల కోసం ఉచిత వసతి, భోజనం, వైద్య సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు. వివరాలకు 9848406465, 7288809 389లలో సంప్రదించాలన్నారు.

ఆక్యుప్రెషర్ శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-తాడేపల్లి: ఆక్యుప్రెషర్ చికిత్స శిబిరానికి విశేష స్పందన లభించిందని రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి అధ్యక్షులు మున్నంగి వివేకానంద రెడ్డి అన్నారు. ఎంటీఎంసీ పరిధిలోని ఉండవల్లి సెంటర్ వంశీ టాలెంట్ హైస్కూల్లో ఏర్పాటుచేసిన ఆక్యుప్రెషర్ చికిత్సా శిబిరాన్ని గురువారం మొదటిరోజు రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి ప్రతినిధుల బృందం ప్రారంభించారు.

వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని శీలంవారిపల్లి గ్రామానికి చెందిన నాయుడు రాధాకృష్ణ కుమారుడు అజయ్, జ్యోతికల వివాహ వేడుక గురువారం హైదరాబాద్‌లోని యస్.వి. యం గ్రాండ్ ఎలైట్ హాల్‌లో జరిగింది. ఈ వివాహ వేడుకలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే కావలి నియోజకవర్గం పరిశీలకులు కదిరి బాబురావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కదిరి ప్రకాశ్‌రావు, కదిరి బాబురావు విద్యాసంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కదిరి పార్థసారథి, పరుకుంటపాడు మాజీ ఎంపీపీ సుంకరి వెంకటాద్రి, కెవియన్‌యల్+2, కళాశాల చైర్మన్ ఇరగని చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి పనిచేయాలి

విశాలాంధ్ర-దొనకొండ: సచివాలయం సిబ్బంది ప్రజల సమస్యల పరిష్కారానికై పని చేయాలని కనిగిరి డివిజన్ డీఎల్‌డీఓ సాయికుమార్ తెలిపారు. స్థానిక సచివాలయం 1ను ఆయన గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన సిబ్బంది పనితీరును పరిశీలించారు. సకాలంలో విధులకు హాజరు కావాలని, గైర్హాజరు అయిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ ఎంపీడీఓ వి.వసంతరావునాయక్‌ను ఆదేశించారు. సచివాలయానికి వచ్చిన ప్రజలతో అణకువగా మాట్లాడి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, ఇదే ప్రభుత్వ ధ్యేయమని ఆయన అన్నారు. ఎవరిపై అయినా ఆరోపణలు వస్తే చర్యలు తప్పవంటూ సాయికుమార్ హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వసంతరావునాయక్, ఈఓఆర్‌డీ ఎస్.డేవిడ్ ఉన్నారు.

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే అన్నా

విశాలాంధ్ర-బేస్తవారిపేట : బేస్తవారిపేటకు చెందిన తోటపల్లి వెంకట శేషఫణి శర్మ కుమార్తె వివాహ మహోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే అన్నా రాంబాబు ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

విశాలాంధ్ర-కంభం : కంభం మండలం చిన్నకంభం గ్రామంలో గురువారం ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో బిపి, షుగర్, ఈసిజి మరియు కంటి పరీక్షలు నిర్వహించినారు. ఈ వైద్య శిబిరంలో 102 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ముందుగా చిన్న కంభం సర్పంచి రసూల్ ఈ వైద్య శిబిరాన్ని ప్రారంబించారు. డాక్టర్ రామంజినేయులు వైద్యసేవలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిమ్స్ హాస్పిటల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఎస్. ప్రభాకర్, నారాయణ, హాస్పిటల్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రియాంకను ఆశీర్వదించిన చింతలచెరువు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి ఎంపీపీ దంతలూరి ప్రకాశం మనవరాలు వైసిపి నాయకులు దంతులూరి కరుణాకర్ కుమార్తె పుష్పలంకరణ కార్యక్రమంలో ఏపీ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతల చెరువు సత్య నారాయణరెడ్డి గురువారం పాల్గొని ప్రియాంకను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు వీరం రెడ్డి బ్రహ్మారెడ్డి, మూలే గోపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, శివారెడ్డి, అంజిరెడ్డి పాల్గొన్నారు.

ప్రైవేటు కార్యక్రమంలో ఎమ్మెల్యే బుర్ర

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మండలం చాకిరాల పంచాయితిలో వైఎస్సార్‌సీపీ నాయకులు దంతులూరి కరుణాకర్ స్వగృహములో గురువారం జరిగిన వేడుకలో ఎమ్మెల్యే బుర్ర మధుసూధన్ యాదవ్ పాల్గొని కరుణాకర్ కుమార్తె ప్రియాంకను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మండల ఎంపీపీ దంతులూరి ప్రకాశం, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ , సంగు సుబ్బారెడ్డి, సిఎస్పురం జడ్పిటిసి మేకల శ్రీనివాసులు, ఎస్సై దాసరి ప్రసాద్, కౌన్సిలర్లు, సర్పంచ్లు, ఎంపీటీసీలు మండల నాయకులు పాల్గొన్నారు.

ఇమ్మడి చెరువులో విగ్రహ ప్రతిష్ఠ

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని ఇమ్మడి చెరువు గ్రామంలో శ్రీ సాయిబాబా నూతన విగ్రహ ప్రతిష్టను మాజీ శాసనసభ్యులు, మాజీ జడ్పీ చైర్మన్ ముక్కు కాశిరెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి కనిగిరి శాసనసభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ పాల్గొని దేవుని ఆశీర్వాదాలు పొందారు. ఈ క్రమంలో జిల్లా జడ్పిటి సంఘం అధ్యక్షులు వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరపతిరెడ్డి, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సాయి నీ కృప ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆయన చల్లని దీవెనలతో ప్రజల సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రామన తిరుపతిరెడ్డి, నాగూర్ యాదవ్, సింగల్ విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు, మాజీ సింగల్ విండో అధ్యక్షులు పోల్లా సుబ్రమణ్యం, జాల్లపాలెం సర్పంచ్ శ్యామల కృష్ణారెడ్డి, బిసి సెల్ అధ్యక్షులు యేలిక రమణయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు గోన జేమ్స్ పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు వలంటీర్ మృతి

విశాలాంధ్ర-పొన్నూరు: పొన్నూరు మండలం మన్నవ గ్రామంలో గురువారం విషాదం చోటుచేసు కుంది. గ్రామానికి చెందిన వలంటీర్ అన్నవరపు మానస దుస్తులు ఉతక టానికి వెళ్లి ప్రమాదవశాత్తు తుంగభద్ర డ్రైన్‌లో పడిపోయింది. గమనిం చిన స్థానికులు హుటాహుటిన గాలింపు చర్యలు చేపట్టారు. కొంత దూరం కొట్టుకు పోయిన మానసను బయటకు తీశారు. అప్పటికే ఆమె మృతి చెంది ఉంది. ఈ సంఘటనతో గ్రామంలో పెద్ద ఎత్తున విషాదఛాయలు అలముకున్నాయి. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పొన్నూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై పొన్నూరు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇసుక లోడ్ చేస్తుండగా యువకుడు మృతి

విశాలాంధ్ర-తాడేపల్లి: గుంటూరు జిల్లా తాడేపల్లి పరిధి గుండిమెడ ఇసుక రీచ్లో అనుమానస్పదస్థితిలో యువకుడు మృతి చెందిన ఘటన బుధవారం రాత్రి చోటు చేసుకుంది. తాడేపల్లి పోలీసులు తెలిపిన వివరాల మేరకు జేసీబీతో ఇసుకను లోడింగ్ చేసే క్రమంలో ట్రాక్టర్‌లో యువకుడు ఇసుకను సరిచేస్తున్నాడని చెప్పారు. ఈ క్రమంలో గమనించని జేసీబీ డ్రైవర్ ఇసుకను లోడింగ్ చేశాడని, దీంతో ఊపిరాడక ప్రత్తిపాడుకు చెందిన బందారు వర్మ(21) అక్కడిక్కడే మృతిచెందాడని తెలిపారు. మృతదేహాన్ని మణిపాల్ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు తెలిపారు.

ఉపాధి కులి మృతి

విశాలాంధ్ర-త్రిపురాంతకం :

త్రిపురాంతకం మండలంలోని టి చేర్లోపల్లిలో బతుకు దెరువు కోసం ఉపాధి పనికి వెళ్తూ మహిళా మృతి చెందింది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం పుచ్చకాయల సావిత్రి 37 ఉపాధి పనికి వెళ్తూ మార్గం మధ్యలో కుప్పకూలింది. అధిగమించిన తోటి ఉపాధి కూలీలు పరిశీలించగా ఆమె అక్కడికి అక్కడే మృతి చెందినట్లు వారు నిర్ధారించారు. దీనితో కుటుంబ సభ్యులు, గ్రామస్థులలో విషాద ఛాయలు అలముకున్నాయి.

అత్యధిక మెజారిటీ అందిస్తాం

విశాలాంధ్ర-మంగళగిరి: మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిని అత్యధిక మెజా రిటీతో గెలిపించుకుంటామని మంగ ళగిరి-తాడేపల్లి నగర వైసీపీ అధ్య క్షులు దొంతిరెడ్డి వేమారెడ్డి అన్నారు. మంగళగిరి తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంగళగిరి-తాడేపల్లి నగర వైసీపీ అధ్యక్షుడిగా తనకు అవకాశం కల్పించిన సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజక వర్గంలో చిన్న చిన్న మనస్పర్థలు, సమస్యలు ఉన్నా వాటన్నిటినీ అధిగమించి మరోసారి మంగళగిరిలో వైసీపీ జెండా ఎగురవేసేందుకు అందరూ సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మంగళగిరి అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తాడేపల్లి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్లు రఫీ, గోరె బాబు, మైనార్టీ నేత ఇక్బాల్ పాల్గొన్నారు.

పురుగుమందు తాగి వృద్ధుడు మృతి

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని వేముల బండ గ్రామానికి చెందిన నలబోతుల చిన్న కోటేశ్వరరావు(60) పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కోటేశ్వరరావు భార్య గత కొంతకాలంగా ఆయనకు దూరంగా ఉంటోంది. దీంతో అతను చెడు వ్యసనాలకు అలవాటు పడ్డాడు. దీనికి తోడు కోటేశ్వరరావుకు పలు రకాల వ్యాధులు ఉండడంతో మనస్థాపానికి గురయ్యాడు. బుధవారం రాత్రి పొలానికి

తెచ్చుకున్న గడ్డి మందు ను తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం తెలుసుకున్న విఆర్వో జి.కోటయ్య పోలీసులకు సమాచారం చేరవేశాడు. ఏఎస్ఐ పవన్ కుమార్ మృతదేహాన్ని పరిశీలించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసు కున్నారు. పెద్ద కుమార్తె సుధారాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

మహిళా రెజ్లర్ల ఉద్యమానికి మద్దతివ్వాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: మహిళా మల్లయోధుల ఉద్యమానికి దేశ ప్రజలందరూ మద్దతి వ్వాలని ప్రముఖ రచయిత్రి పోగుల విజయశ్రీ కోరారు. పతకాలు సాధించి జాతీయంగానూ, అంతర్జాతీయంగానూ భారత కీర్తి పతాకం ఎగురవేసిన మహిళా మల్లయోధులు వీధులకెక్కి నిరసన తెలియజేయాల్సిన పరిస్థితి రావటం విచారకరమని ఆవేదన వ్యక్తంచేశారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద 15రోజులుగా ఆందోళన చేస్తున్న మహిళా మల్లయోధుల ఉద్యమానికి మద్దతుగా స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'మహిళా సభ్యులు ఒక ప్రత్యేక సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయశ్రీ మాట్లాడుతూ ఒలింపిక్స్ కామన్వెల్త్ గేమ్స్ పతకాలు సాధించి భారతదేశ కీర్తి పతాకాన్ని ప్రపంచ వ్యాప్తంగా చాటిన మహిళా మల్లయోధులుపై ఒక ఎంపీ లైంగిక వేధింపులకు పాల్పడటం అవమానకరమన్నారు. తమకు న్యాయం చేయాలని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కొన్ని రోజులుగా నిరసన తెలుపుతున్న రెజ్లర్లకు దేశం మొత్తం సంఘీభావం తెలుపుతున్నట్లు చెప్పారు. రచయిత్రి ఎవికె సుజాత, పింగళి భాగ్యలక్ష్మి, కమలకుమారి, లావణ్య, విజయభారతి తదితరులు పాల్గొన్నారు.

నేడే బాలినేని, సచీదేవిల వివాహ దినోత్సవం

శుభాకాంక్షలు తెలిపిన దారపనేని, జిల్లా వాసులు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ప్రకాశం జిల్లా సీనియర్ వైకాపా నాయకులు, మాజీ మంత్రివర్యులు, ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసులురెడ్డి, ధర్మపత్ని సచిదేవిల వివాహ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా గురువారం సాయంత్రం హైదరాబాదులోని బాలినేని నివాసంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, ప్రకాశం జిల్లా కో-ఆపరేటివ్ జిల్లా బ్యాంక్ చైర్మన్ మాదాసి వెంకయ్య, దేవరపల్లి అంజిరెడ్డి, రామాంజనేయులు, కొమ్ము శ్యామేలు, షేక్ జానీ గురువారము అడ్వాన్స్ శుభాకాంక్షలు తెలిపారు. బాలినేనికి పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలిపి షిరిడి సాయిబాబా చిత్రపటాన్ని బహుకరించారు. ఇటువంటి వివాహ వార్షికోత్సవ వేడుకలు భవిష్యత్తులో ఇంకా ఎన్నో జరుపుకోవాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నామని వారు తెలిపారు.

లోకోస్ యాప్‌పై శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-తర్లుపాడు : మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానిక వెలుగు కార్యాలయ ఆవరణలో గురు వారం ఏపీఎండి పిచ్చయ్య ఆధ్వర్యంలో లోకోస్ యాప్‌పై గ్రామ సంఘ సహా యకులకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా స్థాయిలో శిక్షణ పొందిన ఏపిఎండి పిచ్చయ్య మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వ మహిళా సంఘాల యొక్క సభ్యురాల సమాచారం, గ్రూపుల సమాచారం, గ్రామ సంఘాల యొక్క సమాచారాలు అనగా దేశమంతా ఈ లోగోస్ యాప్ ద్వారా ఒకే విధంగా సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. లోకోస్ యాప్ ద్వారా సంఘ సభ్యుల యొక్క సమాచారాన్ని ప్రతి నెంబర్కు ఒక ఐడి క్రియేట్ చేసి జాతీయస్థాయిలో మహిళా సంఘాల యొక్క వివరాలన్నీ ఆన్లైన్లో పొందుపరచడం జరుగుతుందన్నారు. ప్రతి మహిళా సంఘ సభ్యురాలు తప్పనిసరిగా ఈ సర్వే నిర్వహించ పడుతుందన్నారు. అందువలననే మండలంలోని అందరూ గ్రామ సంఘ వివోలకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎండి పిచ్చయ్యతోపాటు సీసీలుసాయి, శ్రీనివాసులు, పరిశీలకులు ఎల్‌సి నాగభూషణం, శిక్షణ పొందిన వివోఏలు షేక్ కరిష్మా, నూనె సుధారాణిలు, అకౌంటెంట్ శ్రీదేవి మండల పరిధిలోని వివోఏలు పాల్గొన్నారు.

'నాడు - నేడు' పనులను పరిశీలించిన ఎంఈఓ

విశాలాంధ్ర-బేస్తవారిపేట : మండలంలోని పూసలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నాడు నేడు పనులను ఎంఈఓ జింకా వెంకటేశ్వర్లు గురువారం తనిఖీ చేశారు. అనంతరం పాఠశాలలో నిర్వహిస్తున్న 10వ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థుల ప్రత్యేక తరగతులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈ రామాంజనేయరెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు లీనా గ్రేస్ పాల్గొన్నారు.

వాహనాలు తనిఖీ చేసిన ఎస్సై మాధవరావు

విశాలాంధ్ర-బేస్తవారిపేట : స్థానిక ఆర్యేనగర్ జంక్షన్‌లో గురువారం ఎస్సై మాధవరావు వాహనాలను తనిఖీ చేసి వారి వద్దనున్న పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని వారికీ జరిమానా విధించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

విశాలాంధ్ర-పెద్దారవీడు : పెద్దారవీడు మండలంలోని తోకపల్లి గ్రామంలో జరుగుతున్నటువంటి ఉపాధి హామీ పథకాల పనులను ఎంపీడీవో నాసర్‌రెడ్డి పరిశీలించారు. ఆయన కూలీలతో మాట్లాడుతూ కొలతల ప్రకా రంగా పనిచేసి ఎక్కువ వేతనం పడే విధంగా పని చేసుకోవాలని సూచించారు. మాస్టర్‌లలో రానివారికి హాజరు వేస్తే కఠిన చర్యలు ఉంటాయని ఫీల్డ్ అసిస్టెంట్లును హెచ్చరించాడు.

సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం:

ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల, పెన్షనర్ల సమస్యలు పరిష్క రించని ఎడల ఈ నెల 22వ తేదీ నుంచి ఆందోళన కార్య క్రమాలకు సిద్ధమవుతున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీ జీఈఎ)గుంటూరు జిల్లా అధ్యక్షులు సయ్యద్ చాంద్‌బాషా హెచ్చరించారు. ఈ మేరకు గురువారం స్థానిక సాయిబాబా ఆలయం నందు తాడికొండ తాలూకా యూనిట్ కార్యవర్గ సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా చాంద్‌బాషా మాట్లాడుతూ ఉద్యోగుల జీతభత్యాలు, పెన్షనర్ల పెన్షన్స్ ప్రతి నెల 1వ తేదీన చెల్లించే విధంగా చట్టం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చట్టబద్ధత లేని సీపీఎస్‌ను రద్దు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పాదయాత్రలో వైఎస్ జగన్ ఇచ్చిన హామీ మేరకు కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు మురళీ, తాలూకా యూనిట్ అధ్యక్షులు సుబ్బారావు, కార్యదర్శి సుమిత్ర, నగరశాఖ అధ్యక్షులు వై.నాగేశ్వరావు, నగరశాఖ ఉపాధ్యక్షులు పెద రత్తయ్య పాల్గొన్నారు.